సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రంగారెడ్డి · వికారాబాద్ · మేడ్చల్

బుధవారం 20 మార్చి 2024

పేజీలు : 8


# ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 19): మణికొండ మున్సిపల్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్. ఎన్. ప్రభావతి, బి. శివరామక్రిష్ణ, కాంతారావు చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# కోళ్లదాన పేరుతో వెలిసిన కంపెనీ నుండి దుర్వాసన

- ఇబ్బందులు పడుతున్న చుట్టుపక్కల రైతులు
- కుళ్లిన జంతు కళేబరాల తో కల్తీ నూనె తయారీ
- గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న వైనం
- రోగాల బారిన పడుతున్న గ్రామాల ప్రజలు
- కంపెనీ వైపు మళ్లి చూడని రెవెన్యూ, పోలీస్ అధికారులు



దోర్నాల్ సమీపంలో ఫ్వీడ్ పేరుతో ఏర్పాటుచేసిన కంపెనీ.



కంపెనీలో కల్తీ నూనె ట్యాంకర్.

ధారూర్,మేజర్ న్యూస్ (మార్చి 19):కోళ్ల దానా పేరుతో వెలసిన కంపెనీ నుండి భయంకరమైన వాసన వెలువడడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు పొలాలలో పనిచేసే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మండల పరిధిలోని దోర్నాల్ రెవెన్యూ పరిధిలో ఉన్న మరియా ఫ్వీడ్ కంపెనీ నుండి దుర్వాసన వస్తుండడంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కొంతమంది వాసనతో తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరుతున్నారని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా మండల రెవెన్యూ అధికారులు గానీ, పోలీసులు ఆ కంపెనీ వైపు చూడడం లేదని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు కోళ్ల దాన అని చెప్పి యాజమాన్యం మాత్రం జంతు కళేబరాలతో అనారోగ్యానికి గురిచేసి ప్రాణాంతకమైన నూనెను తీసి హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాలకు పంపుతున్న ట్లు విశ్వసనీయ సమాచారం.కంపెనీలో పని చేసేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని పనిచేస్తున్నారు. స్థానికులకు మాత్రం ఎలాంటి ఉపాధిని ఇవ్వడం లేదని ఈ ఈ కంపెనీ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని రైతులు పొలాలలో పని చేసుకోవడానికి కూడా రావడం లేదు అని ఈ దుర్వాసనతో కులాలలో పంటలు పండించినా కూలీలు రావడంలేదని తెలిపారు. సంబంధిత అధికారులు మాత్రం కంపెనీ వైపు మళ్లి చూడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో అధికారులకు కూడా ముడుపులు అందుతున్నాయా? అనే అనుమానం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కంపెనీ దుర్వాసన నుండి కాపాడాలని చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిశీలించి చర్యలు తీసుకుంటాం : తహసిల్దార్ సాజీదా బేగం**



ఇప్పటివర కు నా దృష్టికి రాలేదు. గ్రామ ప్రజలకు రైతులకు హానికరంగా ఉంటే కంపెనీపై చర్యలు తీసుకుంటాం.

# ఫిర్యాదులకు వెంటనే స్పందించాలి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19): సీ - విజిల్ ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం ఎన్నికల అధికారులను ఆదేశించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గానికి జరుగనున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్, ఎక్సైజ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల తో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మిగతా 3లో

# ఇరుకు రోడ్డులో భారీ వాహనాలు

- అదుపు తప్పితే ప్రాణాలకే ప్రమాదం ప్రయాణికులకు తప్పని కష్టాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్19):అసలే ఇరుకు రోడ్డులు,దానికి తోడు పరిశ్రమలకు వచ్చే భారీ వాహనాలతో ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా శ్రీ రామ కాలనీ మారింది.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో భారీ వాహనాలతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు.ఆది మరిచి ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయనే సూచనలు కనిపిస్తున్నాయి.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో పరిశ్రమలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి, మిగతా 2లో

## ఉపాధి హామీ పనులను

# రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మార్చి19): ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు రెండు రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళ వారం ఉదయం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సి సి రోడ్ల కు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో ఏమేమి పనులు అవసరమో వాటినే చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామంలో ముళ్ళ పొదలు క్లియర్ చేయడం, రోడ్లకు సంబంధించి భూమి చదును చేయడం గ్రామాలలో పెండింగ్ ఉన్న పనులన్నింటిని రెండు రోజుల్లో పూర్తి చేసి, పూర్తి అయిన వాటికీ ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని ఆదేశించారు.గ్రామల పరిధిలో పంచాయతి సెక్రెటరిలను ఇన్వాల్వ్ చేసి గ్రామానికి ఉపయోగపడే పనులు చేయాలని అన్నారు.ఎన్ ఆర్ ఇ జి ఎస్ వ్యవస్థను బలోపేతం చేస్తూ కూలీల మిగతా 3లో

# బడంగ్‌పేట్‌లో బిఆర్ఎస్ క్యాడరే నా బలం.... నా బలగం సబితా

- ఢిల్లీలో కాసాని జ్ఞానేశ్వర్ గళ్ళం వినపడాలి
- బిజెపి, కాంగ్రెస్, ప్రతిపక్ష నాయకులు గతంలో బిఆర్ఎస్ ఓటర్లతో గెలిచినవారే
- కేంద్రానికి, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వమానికి కేసిఆర్ అంటే భయమే
- మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 19): బడంగ్పేట్ లో క్యాడరే నా బలం నా బలగం అని భారత రాష్ట్ర సమితి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పెట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి హాజరై, ఆమె ప్రసంగించారు... బి ఎం సి ముఖ్య కార్యకర్తల సమావేశం అనగానే బి ఆర్ఎస్ క్యాడరీ తరలిరావడం అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుండి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పేరు ప్రకటించగానే భారీ ఎత్తున కార్యకర్తలు సమావేశాన్ని విజయవంతం చేయడం తనకు ఆనందంగా ఉందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఇప్పటి నుండి నిబిడీకృతమైన ఉత్సాహంతో పనిచేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించి భారత రాష్ట్ర సమితికి మహేశ్వరం నియోజకవర్గం చేవెళ్ల పార్లమెంటు స్థానం నుండి బహుమతిగా ఇవ్వాలని కోరారు. మిగతా 2లో

# బడంగ్‌పేట్‌లో బిఆర్ఎస్ క్యాడరే నా బలం.... నా బలగం సబితా రెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** గత శాసనసభ ఎన్నికల్లో మీరంతా కష్టపడి నా గెలుపులో భాగస్వామ్యులైన మీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని, అదే విధంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాసాన్ని జ్ఞానేశ్వర్లు భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఢిల్లీలో వారి గళం వినపడాలని కోరారు. రూలింగ్ లో ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మొదలైందని కొద్ది రోజులలో రోడ్ల ఎక్కే పరిస్థితి వస్తుందని అన్నారు. సబితా రెడ్డి కి గతంలోఅసెంబ్లీ ఎన్నికల్లో తొమ్మిది వేల మెజార్టీతో, అప్పుడే పార్లమెంట్ ఎన్నికల్లో 18 వేల మెజార్టీతో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ ఓటర్లు 26,000 వేల మెజార్టీతో భారత రాష్ట్ర సమితిని గెలిపించారని ప్రతిపక్ష నాయకులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఇప్పుడు కూడా రాబోయే ఎన్నికలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మధ్యన జరుగుతాయని అన్నారు. భారత రాష్ట్ర సమితి ఎంతోమంది నాయకులను తయారు చేసిందని, వారి వీరే... కొండ, గడ్డం ప్రతిపక్షంగా ఇప్పుడు నిలబడిన నాయకులు అని ప్రజల గుర్తిస్తారని అన్నారు. అధికారంలో లేకపోవడంతో కొందరు నేతలు అటు ఇటు పోతున్నారని బి ఆర్ఎస్ క్యాడర్ మాత్రం అలాగే ఉందని అన్నారు. ఆ కేడరే తనకు బలము బలగమూ అని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేన్నప్పుడు ఎల్ఆర్ఎస్ పై విమర్శలు చేశారని, అధికారం వచ్చిక ఇప్పుడు మాత్రం ఆ స్కీముని అమలు చేస్తలేరని ఎద్దేవా చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఉచితంగా ఎల్.ఆర్.ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు నీళ్లు, విద్యుత్తు ఇవ్వడం లేదని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుండి భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నూటికి నూరు శాతం విజయం సాధిస్తున్నారని అందుకు మీరంతా సహకరించాలని ఆమె అభ్యర్థించారు. మొన్నా వచ్చిన మోడీ కూడా కెసిఆర్ను అనడమే తప్ప రెండు వేల ఉద్యోగాలు, నల్లధనం వెనికి తెస్తానని చెప్పిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు సమ్ రెడ్డి స్వప్న వెంకటరెడ్డి, భీమిడి జగన్ స్వప్న జంగారెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, చుక్క శివకుమార్, పెద్దబావి ఆనంద్,పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రాజు, నరేందర్ గౌడ్, బోద్ర మోని రమేష్ ముదిరాజ్, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు సబితమ్మ అభిమానులు యువకులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్డులో భారీ వాహనాలు



**మొదటిపేజీ తరువాయి...** దీనికి తోడు పరిశ్రమలకు వచ్చే భారీ వాహనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఎందుకంటే పరిశ్రమకు వచ్చే భారీ వాహనాలు ఉదయం వేళ రావడం, ముఖ్యంగా స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ప్రయాణికులకు ఎంతో నరకంగా మారింది.శ్రీరామ కాలనీలో ప్రధాన రహదారి చిన్నది కావడం, దుకాణదారులకు సరైన పార్కింగ్ లేకపోవడం, పరిశ్రమలకు వచ్చే భారీ వాహనాలు పెద్ద ఎత్తున లోడ్ లతో రావడం చాలా ప్రమాదకరంగా మారిందంటున్నారు స్థానికులు. ప్రధానంగా ఉదయం వేళ భారీ వాహనాలతో ప్రమాదం పొంచి ఉంది.స్కూల్ కి చిన్నారులను తీసుకువెళ్లే సమయాలలో వాహనాలు వేగంగా రావడం,భారీ లోడ్ లతో రావడం పట్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.ప్రమాదాలు జరుగుతాయని తెలిసిన బడా పరిశ్రమలు నడుపుతున్న యజమానులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించడం పట్ల కాలనీ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు పరిశ్రమల వాయు కాలుష్యం,ఇటు భారీ వాహనాలతో శ్రీరామ కాలనీలో నివసిస్తున్న తమ ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందంట్టున్నారు ప్రజలు.ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు,మున్సిపల్ అధికారులు బడా పరిశ్రమలపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమణనార్హం.ఇకనైనా మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులు వెంటనే స్పందించి జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పరిశ్రమలు, కాలనీలోకి వచ్చే భారీ వాహనాలపై చర్యలు తీసుకోని తమ ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన అధికారులకు కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 11 వ వార్డు దర్గా ఖలీజ్‌ఖాన్ ప్రాంతంలో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ పైపులైన్‌లు నిండిపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని కార్పోరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి మంగళవారం కార్పోరేషన్ సిబ్బందితో డ్రైనేజీ పైపులైన్లను శుభ్రం చేయించారని తెలిపారు. స్థానిక 11 వ వార్డు కార్పొరేటర్ లేనందున సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. సమస్యలను స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులతో సంప్రదించి 11 వ వార్డులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు.



## కందుకూరులో కేంద్ర బలగాలతో భారీ పోలీసు కవాతు




కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 19): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండి మక్బుల్ జానీ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.మండల కేంద్రంలో శ్రీశైల జాతీయ ప్రధాన రహదారిలో, రాచులూరు బేగంపేట్, తిమ్మాపూర్ గ్రామాలలో కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు. ఎస్ఐలు శ్రావణ్ కుమార్ ,సైదులు, వెంకటయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిప్పలపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు అంబటి కృష్ణ



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 19): మండల పరిధిలోని చిప్పలపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల అధికారి అబ్దుల్ ఖాదర్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా అంబటి కృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మామిళ్ల రాజు ముదిరాజ్, కార్యదర్శి పొలమోని సురేష్ ముదిరాజ్, డైరెక్టర్లుగా గోపాల్ దాస్ జంగయ్య, అంబటి యాదగిరి ముదిరాజ్, పొలమోని రమేష్ ముదిరాజ్, మిద్దెల రవి, దిద్దేల లక్ష్మయ్య, మామిళ్ళ ప్రవీణ్ లను ప్రకటించారు.

## సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ చేతులమీదుగా అవార్డును అందుకున్న కుమారి గోగికార్ సౌమ్య

సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి, తెలంగాణ రాష్ట్ర భాషా–సాం స్కృతిక శాఖ వారి సౌజన్యంతో మంగళవారం ఉదయం రవీంద్ర భారతి మెయిన్ హాల్‌లో కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ (యు.ఎస్.ఏ.),విశ్వ కర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్‌ల సహకారంతో "భారతీయ సంస్కృతి–అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరస్వతి మాతా ఉపాసకులు దైవాజ్ఞ శర్మ విచ్చేశారు.

## బీజేఎంసీలో పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై పర్యవేక్షించిన కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టామని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని 5 వ వార్డు ఎస్ఎంపీ మోడల్ స్కూల్, 15 వ వార్డు గౌతమ్ మోడల్ స్కూల్, 16 వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కమిషనర్ శరత్‌చంద్ర స్వయంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ మేరకు పాఠశాలలతో సైతం సంప్రదింపులు చేసినట్లు వివరించారు.

## చేన్ గేష్ పూర్ ఈద్గా ఏర్పాట్లను పరిశీలించిన తాండూర్ శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 19)ః పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని తాండూరు మండల పరిధిలోని చేన్ గేష్ పూర్ గ్రామ పరిధిలోని ఈద్గా పనులను పరిశీలించిన పరిశీలించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మంగళవారం ముస్లిం సోదరులు,ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి పనులను పరిశీలించారు, రంజాన్ పండుగ నాటికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, నాయకులు సర్దార్ ఖాన్, అజయ్ ప్రసాద్, ఈద్గా కమిటి చైర్మన్ యూసుఫ్ తదితరులు ఉన్నారు.

## చింత చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



చెట్టుపై నుండి పడి మృతిచెందిన నారాయణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి19)ఃప్రమాదవశత్తు చింత చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో చోటుచేసుకుంది.చన్గోముల్ ఎస్ఐ మధుసూధన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...పూడూరు మండల పరిధిలోని సిరిగాయపల్లి గ్రామానికి చెందిన అంబటి నారాయణ(53) మంగళవారం ఉదయం తన భార్యకు తన పొలానికి వెళుతున్నానని చెప్పి పెద్దఉమ్మెంతల్ గ్రామానికి వెళ్ళి అక్కడ బ్యాగరి సుభాస్ చింత చెట్టుకు చింత పండు రాల్పుతుండగా ప్రమాధవష్యత్తు చింత కొమ్మ విరిగి కిందపడగా తలకు రక్త గాయమై,చేతులు కాలు విరిగి అక్కడికక్కడే మృతిచెందాడు.తన భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని, ప్రమాదవశాత్తు చింతచెట్టుపై నుంచి పడి మృతి చెందడాని మృతుని భార్య అంబటి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూధన్ రెడ్డి తెలిపారు.

## సంస్కృతిలో జాబ్ మేళాకు విశేష స్పందన

### 185 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపిక




ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 19):నేటి యువత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకోవాలని సంస్కృతి కళాశాల యాజమాన్యం పేర్కొన్నారు.ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి పాలిటెక్నిక్ కళాశాల లో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్లేస్మెంట్ అధికారి నీలం సింగ్ మాట్లాడుతూ పది ప్రముఖ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్న జాబ్ మేళాలో కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు 400 మంది పాల్గొనగా 185 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. శివకేశవరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. ఉదయ్ కిరణ్, జాబ్ మేళా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ నూతన చైర్మన్ ప్రీతంను కలిసిన వినోద్ కుమార్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 19):తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ప్రీతం ను ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు కుర్రి మహేష్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చౌదరిగుడా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బల్లెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 19): మండలంలోని చౌదరిగుడా సాదత్ అలీగుడాలోని సర్వే నెంబర్ 715లో గల పాత లేఔట్ లో ప్లాట్లను కబ్జా చేస్తున్నారని బాధితులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సదరు పాత లేఔట్ ను కొందరు వ్యక్తులు ఆక్రమించి తిరిగి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ వెంచర్ చేసి తమ స్థలాలను కబ్జాకు యత్నిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో బాధితులు బింగి మల్లేష్ గౌడ్, బింగి సురేష్ గౌడ్, బింగి గవాస్కర్, బింగి జ్ఞానేశ్వర్, బింగి శ్రీనివాస్ ఉన్నారు.

## రైతువేదికలో రైతులకి వరిలో యాజమాన్య పద్ధతులు గురించి రైతు శిక్షణ

### వ్యవసాయ అధికారి ఎస్ మాధవిలత



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 19) :

ప్రతి ఏటా రైతులకు అధికారులు అండగా ఉంటూ రైతులను మెరుగైన పద్ధతులు, ఎక్కువ దిగుబడి విషయంలో అడుగడుగునా అండగా ఉంటున్న అధికారులు. మంగళవారంముడుచింతలపల్లి రైతువేదికలో రైతులకి వరి లో యాజమాన్య పద్ధతులు గురించి రైతు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ అధికారి ఎస్ మాధవిలత వివరించారు.అదే విధంగా వర్మి కంపోస్ట్ లాభాలు వివరించారు. మట్టి పరీక్షలు లాభాలు ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి రైతులకు తెలిపారు. తర్వాత గ్రామంలోని సదాశివ రెడ్డి వరి పొలాలు సందర్శించారు. అందులో భాగంగా జింక్ అప్లై చేయమని రైతుకు తెలిపారు. రైతులకు పంటల విషయంలో ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధీర్ కుమార్, ఎంఏఓ కృష్ణవేణి, ఏడిఏ వెంకట్రామ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులకు వెంటనే స్పందించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మొదటిపేజీ తరువాయి...

సి – విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందిస్తూ, ఆ ప్రాంత ఫ్లైయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ బృందాలు, ఎంసిఎంసి నోడెల్ అధికారికి సమాచారం అందించాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తే తీసుకునే చర్యల పై అవగాహణ కలిగి ఉండాలన్నారు. సి – విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో ఆధారాలు సేకరించాలన్నారు. సీజ్ చేసిన డబ్బులు, వస్తువులను ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం వంటి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద వీడియో గ్రఫీ చిత్రీకరణ చేయాలన్నారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మ్యాపింగ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలన్నారు, సరైన ఆధారాలు లేని డబ్బులు, ఆభరణాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో భద్రపరిచి పంచనామా ప్రక్రియ పూర్తైన తరువాత అప్పగించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. తనిఖీల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, కూకట్ పల్లి జోన్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, సికింద్రాబాద్ జోన్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్, ఎల్.బి. నగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి, అడిషనల్ డిసిపి సత్యనారాయణ, ఏసిపి హన్మంతరావు, పోలీస్ ఎక్సైజ్ అధికారులు నవీన్ కుమార్, కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, ఏ.ఆర్. ఓ.లు, అడిషనల్ ఏఆర్‌ఓలు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులను

## రెండు రోజుల్లో పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి...

సంఖ్యను పెంచుతూ పనులు 100 శాతం పనులు పూర్తి చేయించాలని అన్నారు.గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు.అనుకున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్యను పెంచుకోవాలన్నారు.గ్రామాల పరిధిలో ఉండే చిన్న చిన్న సమస్యలను మండల అధికారుల దృష్టి కి తీసుకురావాలని అన్నారు.ఇప్పటివరకు పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ తప్పని సరిగా జనరేట్ చేయాలనీ, ఏ మండలం లో ఏ తేది వరకు ఎఫ్ టిఓ జనరేట్ అయినది, ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నవి చెక్ చేసుకొని ఆ మండలాల టిఏ లందరూ ప్రణాళిక ప్రకారం ఎఫ్ టి ఓ జనరేట్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్సులో డిఆర్‌డిఎ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి డా.జయసుధ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## వైభవంగా అంబా భవాని జాతర మహోత్సవము



దీపా కాంతులతో అంబా భవాని మందిరం.

కోటపల్లి,మేజర్‌న్యూస్(మార్చి 19)ఃకోట్‌పల్లి మండల కేంద్రానికి సమీపంలోని బుగ్గాపూర్ గ్రామం లో శ్రీ అంబ భవాని జాతర మహోత్సవము పూజారి రాములు ఆధ్వర్యంలో చూడ ముచ్చటగా సాగింది. సోమవారం ప్రారంభమైన ఈ జాతర మహోత్సవంలో ఉదయం 10 గంటలకు ఈశ్వరుడి అభిషేకము, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయము అంబా భవాని అభిషేకము, మధ్యాహ్నము మూడు గంటల నుండి మహిళా మణులు నెత్తిన బోనాలతో అంబా భవాని కి నైవేద్యాన్ని సమర్పించారు.

జాతర మహోత్సవానికి స్థానిక బుగ్గాపూర్ గ్రామ భక్తులతో పాటు చుట్టూరా ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబాభవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహేందర్ దొర, మాజీ సర్పంచ్ లక్ష్మి వెంకటయ్య, గ్రామస్తులు ఉన్నారు.



అంబా భవాని మాతాకు బోనాలతో నైవేద్యాన్ని తీసుకు వెళ్తున్న మహిళలు.

# మహేశ్వరం నియోజకవర్గ విస్తృతస్థాయి... బిజెపి కార్యకర్తల సమావేశం

## - దేశంలో ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ - కామారెడ్డిలో విజయ్ కేతన ఎగిరేసిన ఎమ్మెల్యే కే.వెంకటరమణరెడ్డి

## - భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 19): ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే విధంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సి కె ఆర్ – టి కే ఆర్ కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బోక్క నరసింహారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మిటి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ గా గెలవడం ఖాయమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త దగ్గరికి వెళ్లి మన పరిచయంతో మన గౌరవం పెరుగుతుంది. ప్రతి సమస్యలు కార్యకర్తలతో పాలుపంచుకున్నప్పుడే మనకు విలువలు పెరుగుతాయని తెలిపారు. దేశ ప్రధానిమోడీ కర్తవ్యంతో మనమేం చేసామని అవగాహనతో కార్యకర్తల దగ్గరికి వెళ్లాలని పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండవిశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ....రాబోయే ఎన్నికల్లో కూడా నరేంద్ర మోడీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు అంతా ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని కోరారు. కేంద్రం లో అధికారంలోకి రాగానే మోడీ ప్రభుత్వం రానున్న పది సంవత్సరాలలో తెలంగాణ ప్రగతిపై ఫోకస్ చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి బిజెపి కార్యకర్తకు ఎల్లవేళ అందుబాటులో ఉంటానని, రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా గెలిపిస్తారని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా ఎంతో శ్రమించి కష్టపడ్డారని చివరి క్షణం వరకు తాను ఎన్నికల బరిలో నిలిచానని కార్యకర్తలు కష్టపడ్డ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. నైతికంగా విజయం మనదే, ఎక్కడ కూడా కార్యకర్తలు అధైర్య పడవలసిన అవసరం లేదని ఎల్లవేళలా మీకు తోడుగా అండగా ఉంటానని అన్నారు. మన ప్రత్యర్థి దొంగ ఓట్లతో గెలిచిందని వారికి కూడా తెలుసునని ఈ దొంగ ఓట్లను వెంటనే గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఇంతకు పైరేటుగా దేశం కోసం ధర్మం కోసం న్యాయం కోసం ఓటు కాబట్టి ప్రతి బూతు స్థాయి కార్యకర్త నాతోపాటు కంకణం కట్టుకొని కష్టపడి పనిచేసి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు అందెల పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య యాదవ్, కొలన శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బి ఎం సి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మహేశ్వరం మండలం ఎంపీపీ కొండే వెంకటేష్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాటేకార్ మధుమోహన్, ఎంఎంసి అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, బి ఎం సి, ఎం ఎం సి కార్పొరేటర్లు కంటెస్టెంట్ కార్పొరేటర్లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాలప్రధాన కార్యదర్శిలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు మహేశ్వరం నియోజకవర్గం లోని భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా సహకార బ్యాంకులు రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయి

## డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి19): రైతు సేవా సహకార బ్యాంకులు రైతుల అభ్యున్నతికి ఎంతగానో కృాఎషి చేస్తున్నాయని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని తుర్కయంజాల్ సహకార బ్యాంకు 50వ మహాజన సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ కమర్శియల్ బ్యాంకుల్లో రైతుల సమస్యలు తొందరగా పరిష్కారం కావని, రైతు సేవా సహకార బ్యాంకులను అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన భాధ్యత ప్రతి ఒక్క రైతుపై ఉందన్నారు. కొత్తగా వచ్చిన రైతులకు సభ్యత్వాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార బ్యాంకుల అభివృాఎద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. 2024-25 సంవత్సరానికి గాను బడ్జెట్ ను ఆమోదించడం జరిగిందన్నారు. సంఘం నుండి అప్పు తీసుకొన్న ఆ రైతు ప్రమాదవశాత్తు చనిపోయిన ఆ రైతు కుటుంబానికి ఆర్ధిక సహాయంగా సహకార బ్యాంకు 25వేల రూపాయలను అందిస్తుందని తెలిపారు. రైతులకు పనిముట్లు, యంత్ర పనికిరాలు, పవర్ లీడర్స్, షాప్ కట్టర్స్, తర్పలిన్, పిచికారి పంపులు మొదలైన సామాగ్రిపై సబ్సిడీని సంఘమే భరించి రైతులకు అందజేస్తుందనీ అన్నారు. రైతు రుణ మాఫీ 2018 కి అర్హులైన రైతులు 308 మంది కాగా 228 మందికి ప్రభుత్వం నుండి వచ్చిన మాఫీని వాళ్ల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. కోహెడ గ్రామంలోని ఐదెకరాల స్థలంలో డీసీసీబీ రుణంతో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల రెండు గోదాములను పూర్తి చేశామని, మరో 1500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో శీతల గిడ్డంగి నిర్మాణంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయంజాల్ సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, సభ్యులు సామ సంజీవ రెడ్డి, జక్క రాంరెడ్డి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, చెక్క లక్ష్మమ్మ, శీలం లక్ష్మమ్మ, సీ.ఈ.ఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వికలాంగుల రక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలి

## -ఎన్పీఆర్డి మాజీ కన్వీనర్ తాళ్ల నిర్మల

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 19) : మహిళా వికలాంగుల రక్షణ కోసం ప్రభుత్వం కృాఎషి చేయాలని ఎన్పీఆర్డీ మజి కన్వీనర్ తాళ్ళా నిర్మల అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ లో ఎన్పీఆర్డీ మహిళా విభాగం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.మహిళా వికలాంగుల పట్ల వివక్షత, వేధింపులు కొనసాగుతున్నాయని అన్నారు. వీటిని అరికట్టెందుకు ప్రభుత్వాలు ఎందుకు కృాఎషి చేయడం లేదని ప్రశ్నించారు. మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం కూటిరా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా వికలాంగుల సాధికారత కోసం ఉద్యమలు చేస్తామని అన్నారు. మార్చి 23, 24తేదీల్లో హైదరాబాద్ లో జరుగుతున్న మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం ఎన్పీఆర్డీ మహిళా విభాగం రంగారెడ్డి జిల్లా




కన్వీనర్ గా తాండ్ర సంతోషను ఎన్నుకున్నారు. కమిటి సభ్యులుగా చెక్క విజయ, తాళ్ల నిర్మల, మేతరి లక్ష్మమ్మ, మేన్డు యాదమ్మ, చేక్క అరుణ, రాంబాబు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎన్పీఆర్డీ నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములపై రైతులకే సర్వహక్కులు కల్పించాలి

## రాష్ట్ర అసైన్డ్ భూముల పోరాటసమితి అధ్యక్షుడు కటికెల శ్రీహరి



మహేశ్వరం,మేజర్న్యూస్(మార్చి19): తెలంగాణ రాష్ట్రంలోని అసైన్డ్ భూములపై రైతులకు 20 సంవత్సరాల తర్వాత అమ్ముకొనే , సర్వహక్కులను కల్పించాలని అసైన్డ్ భూముల సర్వహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కటికెల శ్రీహరి అన్నారు. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికి రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కటికల శ్రీహరి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సుమరు 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు లావణిపట్టా ,డి ఫారం పట్టా, ఎర్రగీత పట్టా,సీలింగ్ పోరంబోకు భూములపై దాదాపు 16 లక్షల బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు స్వాతంత్రం అనంతరం నుండి నేటి వరకు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు.అసైన్డ్ భూములను వైద్యఖర్చులకు , పెండ్లిలకు చదువులకు ఇతర అవసరాలకు భూములను అమ్ముకొలేక అనేక ఇబ్బందులకు గురైవుతున్నారని అన్నారు. వేంటనే అసైన్డ్ భూములను అమ్ముకునేలా పూర్తి స్వేచ్ఛ రైతుకలు కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎస్యు నర్సింహ్మా, హెచ్ఆర్సి తిరుపతి, నాగేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్న కూతుర్ని హత్య చేసిన తల్లి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 19): కన్న కూతుర్ని హత్య చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామానికి చెందిన భార్గవి(20)ని ఆమె తల్లి చిత్ర హింసలకు గురిచేసి చున్నీ తో హత్య చేసినట్లు అనుమానం ఉందని కొడుకు ఆరోపించినట్లు తెలిపారు. ఈ సంఘటన జరిగినా అనంతరం తల్లి స్పృాఎహ కోల్పోయింది. హుటాహుటిన కొడుకు ఇంట్లోకి ప్రవేశించి అక్క మృాఎతిచెందగా అనుమానంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భార్గవి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరువుతున్నట్లు ఎసిపి పేర్కొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డుపైనే విద్యుత్ స్తంభాలు

### తిమ్మాపూర్ గ్రామస్తులు ఆందోళన



కందుకూర్, మేజర్ న్యూస్ (మార్చి 19): కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ఆర్ అండ్ బి అధికారుల అలసత్వంతో రహదారిపై విద్యుత్ స్తంభాలు వదిలివేశారు. ఆర్ సి ఐ గేట్ నుండి మీర్ ఖాన్ పేట్ వరకు చేపడుతున్న రహదారి మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆర్ అండ్ బి ఫార్మాసిటీ రోడ్డు వేస్తున్న క్రమంలో అండర్ డ్రైనేజీ వేయకుండా విద్యుత్ స్తంభాలని అలానే వదిలేయడంతో గ్రామస్తులు అనేక అవస్థలు పడుతున్నారు. కాంట్రాక్టర్ హడావుడిగా నిర్మాణ పనులు చేపడు తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో మేము పలుమార్లు విద్యుత్తు అధికారులకు విన్నవించామని, ఈ రోడ్డు వేయడం ద్వారా అనేక సమస్యలు తలెత్తుతాయని ముందుగా డ్రైనేజ్ వేయమని అదేవిధంగా కరెంటు స్తంభాలను రోడ్డుపై నుండి పక్కకు జరపాలని కోరినట్లు వారి పేర్కొన్నారు. అదే విధంగా రోడ్డు వేసిన తర్వాత రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు డ్రైనేజీ పనులు చేపట్టకపోతే కాలనీ మొత్తం జలమయంగా మారుతుందని వారు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. డ్రైనేజీ పనులు వెంటనే నిర్మించాలి అదేవిధంగా స్తంభాలను రోడ్డుపై నుండి పక్కకు జరపాలి లేదా పెద్ద స్తంభాలు వెయ్యాలి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రుణ మాఫీ చేసేది ఎప్పుడు?

● కౌలు రైతులకు రైతు బరోసా కలేనా..? ● మద్దతు ధరకు బోనస్ ఎప్పుడు ఇస్తారు...?

● కాంగ్రెస్ ప్రభుత్వం నీటి బుడగ... ఎంపీ డాక్టర్: లక్ష్మణ్



రైతులను ఉద్దేశించి మాట్లాడున్న ఎంపీ డాక్టర్: లక్ష్మణ్

కీసర,మేజర్ న్యూస్(మార్చి,19):కాంగ్రెస్ ప్రభుత్వం నీటి బుడగతో సమానమని రాజ్యసభ ఎంపీ డాక్టర్: లక్ష్మణ్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా, కీసర మండలం కరింగుడ లో బీజేపీ నిర్వహించిన "ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు" రైతు సమావేశం లో మల్కాజిగిరి లోక్ సభ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌తో కలిసి రాజ్యసభ సభ్యుడు డాక్టర్: లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... కౌలు రైతులకు రైతు భరోసా అన్నారు, ఓట్లు పడ్డాక రైతులను గాలికొదిలేసా రన్నారు. పెట్టుబడి ఇయ్యకుండా రైతుల్ని అప్పుల పాలు జేసారని విమర్శించారు.
కేసీఆర్ ఓడిపోవాలనే మంటలో, కోపంలో నీకు అధికార భిక్షపెడితే కళ్లు నెత్తికి ఎక్కాయని పేర్కొన్నారు. తురుంఖాన్ కేసీఆర్ లక్ష రుణమాఫే చేయలేక పోయాడు, పిట్టల దొర లెక్క మాట్లాడే రేవంత్ రెండులక్షల రుణమాఫీ ఎలా చేయగలడని ఎద్దేవాచేశారు. కోటిన్నర మంది మహిళలు ఒక్కొక్క రికి 2500 రూపాయలు ఇవ్వాలంటే 30 వేల కోట్లు కావాలి. కానీ 200 కోట్ల బస్సు ఫ్రీ అనగానే మురిసిపోతున్నామని, ఎప్పుడు ఇస్తారో ప్రజలు నిలదీయాలని అన్నారు. నరేంద్రమోదీ వచ్చాక ఎరువుల బాధ పోయింది, విత్తనాల బాధ పోయింది. కేసీఆర్ తుగ్లక్ లాగా వ్యవహరించారు తప్ప.. నిజంగా రైతుబాగు కోసం పనిచేయ లేదన్నారు.

**వ్యవసాయం చేసే రైతులకే రైతు బంధు ఇవ్వాలి.. పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్:**

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ..... ఏ రైతులు వ్యవసాయం చేస్తారో వారికే రైతుబంధు ఇవ్వాలి అని చెప్పాను. అట్లలేదు అందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు కేసీఆర్.. ప్రజల పైసల గూర్చి, నేను ఆర్థిక మంత్రిగా ఒక మాట చెప్పిన ఇది రాజుల సొమ్ము కాదు రాళ్లపాలు కావడానికి, ప్రజలు చెమటోడ్చి కట్టినపన్నులు పేదోళ్ల కన్నీళ్లకు పరిష్కారం చూపాలి అని రాసిన కానీ కేసీఆర్ ఇచ్చింది ఉన్నోళ్లకే అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్రమోడీ మాత్రం వ్యవసాయం చేసున్న రైతుకు నేరుగా డబ్బులు ఇస్తున్నారు. లిమిట్ పెట్టి లేనివాళ్లకు మాత్రమే ఇచ్చారు. వడ్లుకొనేది కేంద్రం, ఎరువులమీద సబ్సిడీ ఇచ్చేది కేంద్రం, పంట నష్టపోతే పరిహారం ఇచ్చేది కేంద్రం. కానీ అన్ని నేనే ఇచ్చా అని కేసీఆర్ చెప్పుకున్నారు. పంట నష్ట పరిహారం ఇంతకు ముందు మండలం యూనిట్‌గా ఉండేది, మోదీ వచ్చాక ఎకరం యూనిట్‌గా పరిహారం ఇస్తున్నారు. చివరి అసెంబ్లీలో కేసీఆర్ కేటీఆర్ హరీష్ మాట్లాడుతూ తెలంగాణ అన్నిట్లో నంబర్ వన్ అని చెప్పుకున్నారు. దానితో పాటుగా అప్పుల్లో కూడా నంబర్ వన్ అని చెప్పండి అని నేను చెప్పటం జరిగిందన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరిమీద 1 లక్షా 20 వేల అప్పు ఉందన్నారు. పుట్టే బిడ్డ మీద కూడా లక్ష అప్పు ఉంది. కళ్లముందు నిజాన్ని కూడా అదరగొట్టి బ్రతికినవాడు కేసీఆర్. అప్పట్లో పుట్టెడు వడ్లు పండితే గొప్ప బర్కత్ ఉండేది, ఇప్పుడు నాలుగు పుట్లు పండినా బర్కత్ లేదు. అది గమనించే మోదీ పాతవిధానాలు తీసుకురావాలి అని ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయంలో విచ్చలవిడిగా వాడుతున్న పురుగు మందులను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధానాలే మనలను రోగాలనుండి కాపాడబోతు న్నాయి. బిజెపిని గెలిపించండి మోదీని ఒప్పించి తెలంగాణకు కావాల్సిన నిధులు అన్నీ తీసుకువస్తా మని పేర్కొన్నారు. ఈ పదేళ్లలో 7 లక్షల కోట్ల రూపాయల నిధులతో తెలంగాణ అభివృద్ధి జరిగిందన్నారు.
గెలిపిస్తే డబుల్ డెవలప్ మెంట్ చేస్తా అని మోదీ హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ళ విక్రంరెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మర్పల్లీ అంజయ్య యాదవ్, పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, బుద్ది శ్రీనివాస్, కొమ్మిడి శోభా రెడ్డి, జిల్లాల తిరుమల రెడ్డి, అమరం మోహన్ రెడ్డి,కొల్లపూడి విజయ లక్ష్మి, అచ్చిని నర్సింహ, సింగిరెడ్డీ వెంకట్ రెడ్డి, కాలేరు రామోజీ, మునిగంటి సురేష్, దేశం మల్లేష్ గౌడ్, శ్యాం సుందర్ శర్మ, బొమ్మిడి బుచ్చి రెడ్డి, రాగుల అశోక్ ముదిరాజ్, బొడ శ్రీనివాస్ రావు, చినింగని సుధాకర్, కొల్కురి నగేష్, మెట్టు కృష్ణ యాదవ్, దొబ్బల శ్రీశైలం, నల్ల వెంకట్ రెడ్డి, కొల బాలరాజు యాదవ్, వంగేటి బాపిరెడ్డి, బండారు శ్రీనివాస్ రెడ్డి, ఏలూరి సత్యనారాయణ, ఉట్కూరి పవన్ గౌడ్, అబ్రబోయిన నాగరాజు, కలింపల్లీ కుమార్, కొల మల్లేష్ యాదవ్ మరియు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్కాజిగిరి
ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్







# బైక్ దొంగ అరెస్ట్ : ఎస్ఐ అన్వేష్ రెడ్డి



బైకు దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు.

కుల్కచర్ల,మేజర్‌న్యూస్ (మార్చి19): ఇంటి ముందున్న బైకును దొంగలించిన వ్యక్తిని అరెస్టు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ....ఈ నెల 6వ తేదిన మండల కేంద్రానికి చెందిన సిమెంటు వ్యాపారి గుండుమల్ల శేకర్ తన ఇంటి ముందు బైకును ఆపి ఉదయం వాకింగ్‌కు వెళ్లగా ఇంటి ముందున్న బైకు నం **టీఎస్34జి5021** ను వాకింగ్ ముగించుకొని వచ్చి చూడగా బైకు కనిపించకపోవడంతో బైకును దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారించగా తమ విచారణలో బైకు వీరాపూర్ గ్రామానికి చెందిన బంక యాదయ్య దొంగిలించి హైదరాబాదుకు తీసుకొని వెళ్లగా ఆ బైకును తీసుకొని సొంత గ్రామానికి వచ్చిన యాదయ్యను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మేడ్చల్ కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19): పార్లమెంట్ ఎన్నికలు వెలువడిన నేపథ్యములో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మల్కాజిగిరి -07 పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి), మీడియా సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరును సంబందించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సంబందించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నాగాంజలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజ్ఞానం పరిశ్రమలు - విద్యాసంస్థల మధ్య విస్తృత అంతరం

## డాక్టర్ దేశాయ్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 19): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ -ఇండస్ట్రీ ఇమ్మర్సివ్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ వ్యవస్థాపక డైరెక్టర్- అనురాగ్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ దేశాయ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో సంపాదించిన జ్ఞానం మరియు అవసరమైన జ్ఞానం మధ్య విస్తృత అంతరం ఉందని ప్రస్తుతం, పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య విస్తృత అంతరం ఉందని, విద్యార్థులు కలిగి ఉన్న వాటికి విజ్ఞానానికి మరియు పరిశ్రమకు అవసరమైన వాటికి మధ్య విస్తృత అంతరం ఉందని అన్నారు. భారతదేశంలో సంపాదించిన జ్ఞానం మరియు అవసరమైన జ్ఞానం మధ్య విస్తృత అంతరం ఉందని ఇండస్ట్రీ-అకాడెమియా కనెక్ట్ గురించి మాట్లాడుతూ, ఇంకా చాలా చేయాల్సి ఉందన్నారు. మనము బలమైన కనెక్షన్‌ని అభివృద్ధి చేయడంలో చిన్న చిన్న శిశువు అడుగులు వేస్తున్నాము. వారి మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో స్పష్టమైన విధానం లేకపోవడమే అందుకు కారణం అని ఆయన అన్నారు. పరిశ్రమ-అకాడెమియా సహకారం చట్టం ప్రకారం తప్పనిసరి అని పలువురు ప్రముఖులు మరియు విద్యావేత్తలు గతంలో అభిప్రాయపడ్డారు. దీని గురించి తన అభిప్రాయాన్ని అడిగినప్పుడు, ఇది మంచి ఆలోచన కాదని డాక్టర్ దేశాయ్ అన్నారు. నేను దాని కోసం కాదు. బలవంతంగా అమలు చేయాలనుకున్నది ఏదీ ఫలించదన్నారు. అకాడెమియా మరియు పరిశ్రమలు పరస్పరం ఆధారపడి ఉన్నాయని అన్నారు. దీన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచి ఫలితాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల, సీఈవో శ్రీమతి ఎస్.నీలిమ, ప్రాక్టీస్ ప్రొఫెసర్ వేణుగోపాల్,ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మన్సూర్ పాష, అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ వి.విష్ణు వందన పాల్గొన్నారు.





## భూమి కోసం భుక్తి కోసం

# పోరాడిన యోధురాలు మల్లు స్వరాజ్యం

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామచందర్



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చ్ 19): తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం భుక్తి కోసం పోరాడిన గొప్ప యోధురాలు డాక్టర్ మల్లు స్వరాజ్యమని రంగారెడ్డి జిల్లా సిపిఎం కమిటీ సభ్యులు దుబ్బాక రాం చందర్ అన్నారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ కందుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్ మాట్లాడుతూ... మల్లు స్వరాజ్యం భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం బాల్యంలోనే తుపాకి చేతబట్టి గెరిల్లా పోరాటంలో చేరి తెలంగాణ రాష్ట్రంలో అనేక భూముల పంపిణీ చేయడంలో కీలక పాత్ర వహించారన్నారు. దొరలు జాగీర్ దారు వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని ఆనాడు జరిగినటువంటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మగవారితో సమానంగా పోరాటంలో అగ్రభాగాన నిలబడుతూ నైజాం దేశ్ ముఖ్ ,రాచరిక పాలనకు వ్యతిరేకంగా ఆనాడు జరిగిన మహోన్నత పోరాటంలో కీలక భూమిక పోషించారన్నారు. ఆ తరువాత ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత రెండు పర్యాయాలు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేసినటువంటి వీర వనిత మల్లు స్వరాజ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల బతుకులు మారాలని పేదరికం పోవాలని ప్రతి పేదవాడి చేతిలో భూమి ఉండాలని అన్ని రంగాల్లో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ప్రతి పేదవాడు ముందు ఉండాలని తన బ్రతుకు ఉన్నంతకాలం ప్రజలను అంటిపెట్టుకొని ప్రజా జీవితంలో ఉన్నటువంటి మల్లు స్వరాజ్యం ఈ భూమి ఉన్నంతకాలం తను పేరు ప్రఖ్యాతలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సిఐటియు జిల్లా నాయకులు అంకగళ్ల కుమార్, ఆర్ చందు, ఏ.కుమార్ నాయకులు శేఖర్, రమణి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బొక్క కుటుంబ సభ్యులు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 19): మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఉన్నటువంటి 123 మంది అనాధ మానసిక వికలాంగులకు బొక్క రాంరెడ్డి అరుణ దంపతుల కుమార్తె అర్షిత్ మొదటి జీతం 21001రూ.. మాతృదేవోభవ ఆశ్రమానికి సహాయార్థం అందించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో ఉన్నటువంటి మాతృదేవోభవ అనాధాశ్రమం చేస్తున్న సేవా కార్యక్రమాలు మన అందరికీ తెలిసినదే మనమే సంతోషంగా ఉంటే సరిపోదు మన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా సంతోషంగా ఉండాలి అని తోచినంతలో పదిమందికి సహాయ సహకారాలు అందించాలి అనే గొప్ప సంకల్పంతో మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఉన్నటువంటి 123 మంది అనాధ మానసిక వికలాంగులకు బొక్క రామ్ రెడ్డి అరుణ దంపతుల కుమార్తె బొక్క అర్షిత తన సంపాదనలో మొదటి జీవితం రూ.లు.21,001 అక్షరాల ఆశ్రమానికి మంగళవారం సహాయం చేశారు. అలాగే ఆశ్రమంలో అందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టగిరి మాట్లాడుతూ... ఒక్కరితో మొదలైన ఆశ్రమం ప్రస్తుతం 123 మందికి ఆశ్రమం కల్పిస్తుంది. క్లిష్ట పరిస్థితులలో నడుస్తున్న మాతృదేవోభవ ఆశ్రమానికి ఈ నిధిని అందించిన బొక్క అర్షితకి ఇంత గొప్ప మానవతా మూర్తిని కన్న తల్లిదండ్రులకు బొక్క రామిరెడ్డి అన్నకు 123 మంది అనాధల తరఫున ఆశ్రమ వ్యవస్థాపకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలు సరదాలు షాపింగులు అంటూ వృధా ఖర్చులు పెట్టి ఈ లోకంలో హర్షిత లాంటివారు కోటి ఒకరు మాత్రమే ఉంటారని కొనియాడారు. అలాగే ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి మతిస్మితం లేని అనాదల మీ వంతు సహాయ సహకారాలు అందించడం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క రామ్ రెడ్డి బొక్క హర్షిత, సందీప్ రెడ్డి, కుటుంబ సభ్యులు ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి, ఆశ్రమ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

### చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో

# కాంగ్రెస్ అభ్యర్థికి ఘన విజయం సాధించి పెట్టాలి

- నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, జిల్లా చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 19): రానున్న పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ సాధించి పెట్టి ఈ స్థానాన్ని రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి జిల్లా చైర్ పర్సన్ తీగల అనిత హరినాద్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీకేఆర్ ఇంజనీరింగ్ కన్వెన్షన్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు కార్పొరేటర్ల సమావేశం నిర్వహించారు. టీకేఆర్ కళాశాలలో జరిగిన కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 రోజుల్లోనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా అర్ధరాత్రి తలుపు తట్టినా పూర్తిగా అందుబాటులో ఉంటానని గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని గ్రామాలన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని తెలిపారు.

ముఖ్యంగా సరూర్ నగర్ ఆర్కే పురం డివిజన్లో అభివృద్ధి పనులు ఏమాత్రం జరగడం లేదని నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు అన్నింటిని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా సరే గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడదామని కార్యకర్తలకు తీగల కృష్ణారెడ్డి పిలుపు ఇచ్చారు. అనంతరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులకు ఎంపీటీసీ లకు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే నాయకులను కార్యకర్తలను గెలిపించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలకృష్ణ, (బాలన్న) ఆకుల అరవింద్ కుమార్, సరికొండ పాండు, సరికొండ మల్లేష్, మద్ది కరుణాకర్ రెడ్డి, రావిరాల మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, సుభాన్ పూర్ రాఘవేందర్ రెడ్డి, మర్యాద రాఘవేంద్ర రెడ్డి, పల్లె పాండు గౌడ్, మూలా హనుమంత రెడ్డి, మాజీ వెంకటాపూర్ సర్పంచ్ బోర్ర జగన్ రెడ్డి, సదానంద గౌడ్, సత్యనారాయణ రెడ్డి, జల్పల్లి సుధాకర్ గౌడ్, శ్యామల, శైలజా రెడ్డి, ఎస్కే మహమ్మద్, పంతంగి రాము గౌడ్, మీర్పేట్ కోఆప్షన్ నెంబర్ రవి నాయక్, చప్పిడి సంతోష్ రెడ్డి, కుంచా నాగేందర్ గౌడ్, ముప్పిడి లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లన్నతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా 200 మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (మార్చి 19) : మండల పరిదిలోని వెల్జాల్ సెక్టార్ రాంపూర్ అంగన్వాడి కేంద్రంలలో పద్మ, లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పౌష్టికాహారం, పోషణ్ పక్వాడ, బాలామృతం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిరుధాన్యాలు పౌష్టికాహారం తీసుకోవాలని, చిన్నపిల్లలకు అందజేస్తున బాలమృతంలో ఉండే పోషక విలువల గురించి అదేవిధంగా ఏ మోతాదులో ఎంత తీసుకోవాలో వాటిని తీసుకోవడం వల్ల కలిగే లాభాలను, విటమిన్స్, ఐరన్ మాత్రలు వాడటం వలన పొందే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు పద్మ, లక్ష్మి, ప్రేమర్ స్కూల్ ఉపాధ్యాయులు అనిత, సరస్వతి, అంగన్వాడి ఆయాలు, పాల్గొన్నారు.

# బాదిత కుటుంబానికి డోకూరి సహకారం



తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 19) : మండల పరిదిలోని పెద్దూర్ తండ గ్రామ పంచాయతీకి చెందిన కేతావత్ శంకర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందడం జరిగింది. శంకర్ మృతి విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ డోకూరి ప్రభాకర్ రెడ్డి బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు మృతుని దహన సంస్కారాలకు తన వంతు సహకారంగా 3వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దూర్ తండా గ్రామ నాయకులు ఎం శ్రీను, మాజీ వార్డ్ సభ్యులు రవీందర్, పరిందర్, చందు, చంద్ర, హీర లాల్, రమేష్, రవి, ఏస్.రమేష్, కె. బాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుడాల అరుణ్కుమార్ ముదిరాజ్



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 19) : తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ అభివృద్ధి సంస్థ చైర్మెన్గా బాధ్యతలు తీసుకున్న బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరిన్ని పదవులు అలంకరించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుడాల అరుణ్కుమార్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ను ఆయన స్థానిక నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అందించిన అవకాశాన్ని సద్వినియోగించుకొని పార్టీ బలోపేతంతో పాటు డైరీ డెవలెప్మెంట్కు కృషి చేస్తానన్నారు. ఈ మేరకు పార్టీ అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ను కలిసిన వారిలో కొండె సాయియాదవ్, శ్రీకాంత్ యాదవ్, మాచర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఫైనాన్స్ ఇన్స్ట్రక్టర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్కు చల్లా నరసింహారెడ్డి సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 19): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్టణ మౌలిక సదుపాయాల ఆర్థిక సంస్థ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా ఎన్నికైన కొండల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవితా బాల్ రెడ్డి , సిద్దాల మౌనిక శ్రీశైలం, చల్లా శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, విజయ రెడ్డి, కీసర యాదిరెడ్డి, శేఖర్ రెడ్డి, మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా వెంకటగిరి వెంకటేశ్వరుని రథోత్సవ వేడుకలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 19 ) ఆమనగల్లు వెంకటగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రథాన్ని లాగేందుకు పెద్ద ఎత్తున వెంకటేశ్వరుని భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల హెచ్ఆర్ఏ తగ్గింపుపై ప్రభుత్వం పునరాలోచించాలి

## ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పెరిగిన పని భారంతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు పిఆర్సి, హెచ్ఆర్ఏ తగ్గింపులు వుండు మీద కారం చల్లినట్లుగా మారాయని ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. బుధవారం ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక యాదయ్య, ప్రధాన కార్యదర్శి పద్మారావు, చైర్మన్ పి. సుభాష్ లు కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల హెచ్ఆర్ఏ తగ్గింవు పై వునరాలోచన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పిఆర్సి ఫిట్మెంట్ 21 శాతం కు పెంచడంతో నిరాశలో ఉన్న కార్మికులకు హెచ్ఆర్ఏను 30% తగ్గించి 24% చేయడం ఎంతో బాధ కలిగించిందని ఆవేదన చెందారు. ఆర్టీసీలో 85% మంది ఎస్సీ, ఎస్టీ వర్గాల వారే కార్మికులు గా ఉన్నారని తెలిపారు. ఈ విధానం ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో తీసుకున్నట్లుగా ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి నడిచిన ఆర్టీసీ కార్మికులకు, సాధించిన తెలంగాణలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు తీవ్ర వేదనను కలిగిస్తున్నాయని వెల్లడించారు. పిఆర్సి 30%, హెచ్ఆర్ఏ యధావిధిగా ఉండేట్టు చేసి కార్మికులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్లు ఆదుకోవాలని నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు సుద్దాల సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, కోశాధికారి బీడీ రావు, ఎం రవీందర్ ,పి ప్రభాకర్, నరసింహ, జయ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ ప్లాంట్‌ను ఆవిష్కరించిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశవు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ఓఈఎంలలో ఒకటిగా ఉంది మరియు ఇప్పటికే హోషియార్పూర్ పట్టణాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ తయారీ కేంద్రంతో ప్రపంచ పటంలో ఉంచింది. రాష్ట్రంలో రెండు కొత్త ప్లాంట్లకు శంకుస్థాపన చేయడానికి కంపెనీ ఉత్సాహంగా ఉంది, దీనికి భూమివూజ కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పాల్గొన్నారు. గత ఏడాది చివర్లో ప్రకటించిన కొత్త రౌండ్ పెట్టుబడులకు అనుగుణంగా, సోనాలికా కొత్త ట్రాక్టర్ అసెంబ్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు రూ .1000 కోట్లు, అదనంగా కొత్త హై ప్రెజర్ ఫౌండ్రీ ఏర్పాటుకు రూ .300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ముఖ్యమంత్రి మాన్ హోషియార్ పూర్ లో సోనాలికా గ్రూప్ యొక్క దార్శనిక విస్తరణ ప్రణాళికను ఆవిష్కరించారు, జపాన్ కు చెందిన అనుభవజ్ఞులైన ఇంజనీర్లు ఈ కొత్త సదుపాయాన్ని రూపొందించారు, కఠినమైన జపనీస్ తయారీ ప్రమాణాలకు కట్టుబడి ఉన్నారు, సోనాలికా యొక్క పాదముద్రను 150 దేశాలలో విస్తరించడానికి అసమాన నాణ్యత మరియు సామర్థ్యాన్ని నిర్ధారించారు. ఈ కొత్త ప్లాంట్ ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ ప్లాంట్ యొక్క గర్వించదగిన యజమానిగా కంపెనీ స్థానాన్ని సుస్థిరం చేస్తుంది. సోనాలికా ట్రాక్టర్స్ వైస్ చైర్మన్ డాక్టర్ అమృతాత్ సాగర్ మిట్టల్ ఈ కార్యక్రమానికి హాజరైనందుకు సిఎం మాన్ కు కృతజ్ఞతలు తెలిపారు, హోషియార్ వూర్ లో సోనాలికా యొక్క తాజా రౌండ్ పెట్టుబడులు ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్ తయారీ కర్మాగారం యొక్క గర్వించదగిన యజమానిగా మా స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తాయి. ముఖ్యంగా పంజాబ్ లో కొత్త ప్రాజెక్టుల స్థాపనకు వీలుగా సింగిల్ విండో ఛానల్ ద్వారా ప్రభుత్వ సహకారం అసాధారణంగా ఉంది. ప్రయివేటు రంగం, ప్రభుత్వం మధ్య సహకార



ప్రయత్నాలు వ్యాపార వృద్ధికి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.సోనాలికా ట్రాక్టర్స్ డెవలప్మెంట్ అండ్ కమర్షియల్ డైరెక్టర్ అక్షయ్ సంగ్వాన్ మాట్లాడుతూ, కొత్త కాస్టింగ్ ప్లాంట్ సంవత్సరానికి లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ద్రవీభవన సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున మా హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణి నాణ్యత మరియు విస్తరణ పరంగా పెద్ద ప్రోత్సాహాన్ని పొందుతుంది. అత్యాధునిక జర్మన్ తయారీ కుంకెల్ వాగ్నర్ హై ప్రెజర్ మౌల్డింగ్ లైన్ ను కలిగి ఉన్న డీఆర్ ఏఎస్ ఫైన్ క్వాలిటీ కాస్టింగ్ ఉత్పత్తి ద్వారా ట్రాక్టర్ల నాణ్యతను పెంచడానికి సిద్ధంగా ఉంది అన్నారు.

# ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ,విద్యాపరంగా ఎదిగిన నాడే వారి హక్కులు కాపాడుకోగలరని , వారితోపాటు సమాజం అభివృఎద్ధి చెందుతుందని మాజీ మంత్రి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొండు వుష్పలీల అన్నారు. మంగళవారం తెలంగాణ ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వురస్కరించుకొని బొగ్గులు కుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళా శక్తిని గుర్తించి గౌరవించినప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని శ్రీమతి ఈటెల జమున అన్నారు. ప్రముఖ సంఘ సేవకురాలు మరియు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ మాధవి లత ప్రసంగిస్తూ... సనాతన ధర్మం పట్ల మహిళలు అనుసరించిన విధానాల పట్ల మహిళలఅభివృఎద్ధి సంక్షేమం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల వివరించి అందరి మన్నలను పొందారు . ఈ సందర్భంగా వివిధ రంగాలలో కృఎషి చేస్తున్న మహిళలకు శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోలకం లక్ష్మీనారాయణ ముదిరాజ్, వైస్ చైర్మన్ పగిడాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీ బీమా లక్ష్మణ్ ముదిరాజ్, జేఏసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి లింగాల వుష్పలత, ప్రధాన కార్యదర్శి నీరజ ముదిరాజ్, నగర శాఖ అధ్యక్షులు గుండు నరసింహ ముదిరాజ్ కార్యదర్శి వుల్కం ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృఎతిక నృఎత్య కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరుప్రాజెక్టులో సింగూర్ నుంచి ఖానాపూర్ వరకు ఉన్న 1200 ఎంఎం డయా పీఎస్సీ గ్రావిటీ మెయిన్ పైపు లైన్ లోని 350 ఎంఎం డయా స్లూయిస్ వాల్వ్ కు డ్యామేజీ జరిగింది. ఈ వాల్వ కు మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది.

ఈ పనులు తేది: 20.03.2024, బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు చేపడతారు. కావున ఈ 10 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

★1. ఓ అండ్ ఎం డివిజన్ 3 :★ షేక్ పేట్, టోలిచౌకి, గోల్కొండ, భోజగుట్ట రిజర్వాయర్ ప్రాంత పరిధిలో లో ప్రెజర్ సమస్య.

★2. ఓ అండ్ ఎం డివిజన్ 18 :★ గంకడిపేట్, కోకాపేట్, నార్సింగి, వుప్పాల గూడ, మణికొండ, ఖానాపూర్, నెక్నంపూర్, మంచిరేవుల.

కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదువుగా వాడుకోగలరని కోరడమైనది.

## నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది

## సంతోష్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నగిల శ్రీకాంత్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం మరింత అభివృఎద్ధి చెందుతుందని సంతోష్ నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు నాగిల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం సంతోష్ నగర్ లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ...సాధారణ కార్యకర్త గా ఉన్న తనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని స్వయంగా కలవడం అదృఎష్టంగా భావిస్తున్నట్లు సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నాగిల్లా శ్రీకాంత్ అన్నారు.దేశంలో మరోసారి మోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని దేశంలోనే బిజెపి ఎదురులేని శక్తిగా మారుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం బిజెపి విజయడంకా మోగిస్తుందన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు అభినందనలు తెలిపిన అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు ప్రారంభమైన సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బబ్బూరి బిక్షపతి గౌడ్ తో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ .. పాపన్న విగ్రహ ప్రతిష్టకు ప్రభుత్వం స్థల సేకరణ చేయడం, నిధులు కేటాయించడం శుభ పరిణామం అని అన్నారు. కుల గణనకు కూడా గైడ్ లైన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజులలో బీసీ సంక్షేమ శాఖ, ఆర్టీసీలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాడని గుర్తు చేశారు. ఆర్టీసీలో 300 నూతన బస్సులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రణాళికలు రచించి అందరి మనసులను గెలుచుకున్నాడని చెప్పారు. విద్యావంతుడు, పని పట్ల నిబద్ధత కలిగిన మంత్రిగా కీర్తింపబడడం గౌడ నాయకులుగా తమకు ఆదర్శప్రాయమని అన్నారు. బీసీల సంక్షేమం కోసం పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్న నేతకు మనందరం అండగా నిలవాల్సిన అవసరం ఉందని అంబాల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వైభవంగా ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు





హైదరాబాద్, మార్చి 19, 2024: అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 3వ వుష్కర 36వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు పద్మవిభూషణ్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతుల ప్రత్యేక పర్యవేక్షణలో నిత్య హోమం, తిరువీధి, మూర్తుల అభిశేక కార్యక్రమములు జరిగినాయి. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గోవర్ధనం భట్టాచార్య స్వామి వారి పరివారంచే కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19)ః పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో ఎలాంటి పొరపాటు జరగకుండా ఉండేలా చూడాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం రోజున అలియాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు సెంట్ జోసెఫ్ పాఠశాల లో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. జిల్లాలో 46766 ఆరు మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 46643 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 17 మంది ప్రవేట్విద్యార్థులకు గాను 7గురు పరీక్షకు హాజరయ్యారన్నారు. మాస్ కాఫీ జరగకుండా చూడాలన్నారు.

ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు.

ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాల న్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతో పాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి, మండల అధికారి,అలియాబాద్ చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు తదితరులు ఉన్నారు.

# నకిలీ ధృవపత్రాల అభియోగంతో వ్యవసాయాధికారి సస్పెండ్



నకిలీ ధృవపత్రాల అభియోగంతో సస్పెండ్ అయిన వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 19): నకిలీ ధృవపత్రాలు సమర్పించారని కొడంగల్ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించే బాలాజీ ప్రసాద్ సస్పెండ్ అయ్యారు. కొడంగల్ నియోజకవర్గంలో దాదాపు 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ...ఇటీవల హైదరాబాద్ వ్యవసాయ కమిషనర్ కార్యాలయంలో చేపట్టిన ధృవపత్రాల పరిశీలనలో ఆయన పదో తరగతి ధృవపత్రం నకిలీదని రుజువు కావడంతో వేటు పడింది. ఆయన స్థానంలో లావణ్యను కొడంగల్ మండల వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ఏదైనా శాఖలో పని చేస్తుంటే రెండు నుంచి 8 సంవత్సరాల్లో అధికారులు కచ్చితంగా బదిలీ కావాల్సిందే..కానీ బాలాజీ ప్రసాద్ మాత్రం దాదాపు 14 సంవత్సరాలుగా కొడంగల్ నియోజకవర్గంలోనే ఏవోగా కొనసాగుతూ విధులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనపై పలు ఆరోపణలు వచ్చినా... ఉన్నతాధికారులతో తనకున్న పరిచయాలతో కొనసాగుతూ వచ్చారనే ఆరోపణలు ఉన్నాయి.

**★ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తికి ఎరువుల దుకాణం..!**

నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్న ఓ వ్యక్తికి బాలాజీ ప్రసాద్ తన పలుకుబడిని ఉపయోగించి ఎరువుల దుకాణం ఇప్పించారని, సదరు వ్యక్తి కర్నాటకలో నకిలీ పత్తి విత్తనాల గోదాంను ఏర్పాటు చేసుకొని కొడంగల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏజెంట్ల ద్వారా పత్తి విత్తనాలు అందించినట్లు రుజువు కావడంతో కొంత కాలం జైలుకు వెళ్లి బెయిల్పై విడుదలయ్యారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ముడుపులు తీసుకొని నామమాత్రంగా తనిఖీలు చేస్తారనే ఆరోపణలు వచ్చాయి. ఫర్టిలైజర్స్ దుకాణాల తనిఖీలకు వచ్చే ఉన్నతాధికారుల సమాచారాన్ని ఆయా దుకాణాదారులకు ముందస్తుగా చేరవేయడంతో దుకాణాదారులు జాగ్రత్త వహిస్తూ వచ్చారనే ఆరోపణలు ఉన్నాయి.

**★ వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్ సస్పెండ్ అయిన విషయం వాస్తవమే**
**శంకర్రాథోడ్, ఏడీఏ, కొడంగల్**

కొడంగల్ మండల వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్ సస్పెండ్ అయిన విషయం వాస్తవమే. పదో తరగతి ధృవపత్రం సరైంది కాదని ఉన్నతాధికారులు ఆయనను ఇటీవలే సస్పెండ్ చేశారు. ఒరిజినల్ ధృవపత్రం తిరిగి తెచ్చిస్తానని ఆయన తెలపడంతో అప్పటి వరకు ఆయన విధులకు దూరంగా ఉంటారు.

# ఇంకెన్నాళ్లు డ్రైనేజీ సమస్య

- స్కూల్ ఎదుట, ప్రధాన రోడ్లపై మురుగు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రయాణికులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్19):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 17వ వార్డులో డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానిక ప్రజలు.డ్రైనేజీ మురుగునీరు ఎగువ నుండి దిగువకు చేరి ప్రధాన రహదారిలో స్కూల్ ఎదుట నిలుస్తోంది.దీని కారణంగా స్కూల్ కి వెళ్లే విద్యార్థులు,అటు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు స్థానిక ప్రజలు. మురికి కాలువలతో ఇంకెన్నాళ్లు ఇబ్బందులు ఎదుర్కోవాలని ఆవేదన చెందుతున్నారు ప్రజలు.కోట్ల రూపాయలు అభివృద్ధికి ఖర్చు చేశామని గొప్పలు చెప్పుకునే నాయకురాలు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీరామ కాలనీలో ఉన్న సమస్యలు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నిస్తున్నారు కాలనీ ప్రజలు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 17,18,19,20వ వార్డులలో ఎక్కువగా రోడ్లు, డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందంటున్న న్నారు.శ్రీరామ కాలనీలో ఉన్న సమస్యలపై నాయకులు, అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ,రోడ్లు వేయాలని కోరుతున్నారు.



# మాకు పట్టాలు ఇప్పించండి సారు

- మేడ్చల్ చెక్ పోస్ట్ బంజారా కాలనీ వాసుల డిమాండ్
- కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19)ః

మాకు పట్టాలు ఇప్పించాలని మేడ్చల్ చెక్ పోస్ట్ హనుమాన్ బంజారా కాలనీ వాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారీ మేరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం దాఖలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, మేడ్చల్ చెక్ పోస్ట్, కిష్టా పూర్ రోడ్డులోని హనుమాన్ బంజారా కాలనీ సర్వే నెంబర్: 844/ ఎ , 844/6 ల ప్రభుత్వ భూమిలో మేము గత నలుబది ఏళ్లుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్నామని, మాకు సమీపంలోనే కాంటా కట్టుని నివసిస్తున్న కొండల విజయ కుమార్ అనే వ్యక్తి ఇటీవల మాకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇప్పిస్తానని నమ్మించి, మా వద్ద ఆధార్ కార్డులు తీసుకుని కోర్టు నుంచి మాకు నోటీస్ లు ఇప్పించారని, అంతేకాకుండా, మమ్మల్ని బెదిరించి, మా స్థలాల నుంచి దౌర్జన్యంగా ఖాళీ చేపించి, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మిలాఖతై, మా స్థలాలను లాక్కోవటానికి చూస్తున్నాడని వాపోయారు. సదరు వ్యక్తి నుంచి మమ్మల్ని కాపాడాలని, ఇక్కడ 40 ఏళ్లుగా నివాసముంటూ, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న మాకు పట్టాలు ఇప్పించి, మాకు న్యాయం చేయాలని బంజారా గిరిజనులు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న నాయకులు

తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 19) : మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో ఈనెల 26వ తారీకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు, కులమతాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం పూలే అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ జి సూదకర్, మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు, నాయకులు డెవిడ్, గ్రామ మాజీ తాజా ఉప సర్పంచ్ సూదకర్, మహేష్, గ్రామ యవకులతో కలిసి కల్వకుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్‌కు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ప్రవీణ్ కుమార్, ఏం కుమార్, ఎం మల్లేష్ , ఎం గణేష్, ఎం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయండి



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 19)ః పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని 13వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న క్రికెట్ గ్రౌండ్, సిట్టింగ్ గ్యాలరీ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చే సి యువతకు అందుబాటులో తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ. దివ్యజ్యోతి, నవ జ్యోతి, యువజన సంఘం అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మధుసూధన్‌రెడ్డి, వి.అరవింద్, ఎం. రామక్రిష్ణారెడ్డి, శరత్, చందు, సునీల్‌రెడ్డి, కాంట్రాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి



కుక్కల దాడిలో మరణించిన గొర్రెల వద్ద బాధితులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి19) : ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన మెట్టు రమేష్, మొగుళ్ళ ఐలయ్యలకు చెందిన గొర్ల దొడ్డిలో మంగళవారం వీధికుక్కలు చొరబడి గొర్లపై దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందగా మరో 15 ప్రాణాపయాస్థితిలో ఉన్నాయని బాధితులు తెలిపారు. వీధికుక్కలు పెరిగిపోయాయని గతం నుండి పంచాయతీ పాలకవర్గం సభ్యులకు, అధికారులకు పిర్యాదు చేసినప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని, వీధి కుక్కల దాడిలో తము దాదాపు 2లక్షల వరకు నష్టపోవల్సి వచ్చిందని వారు వాపోయారు. కుక్కలను చంపవద్దని చెపుతున్న వారు ఇలా కుక్కల దాడిలో గతంలోనూ లేగదూడ, గొర్రెలు మృతి చెందిన సంఘటనలకు ఏమి సమాధానం చెపుతారని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైన స్పందించి వీధికుక్కలను నివారించాలని కోరారు. ఈ మేరకు బాధితలను మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కందుల రాజు ముదిరాజ్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకల నర్సింహా, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.